Schools5

# దాశరథీ శతకం

ఈ క్రింద రామదాసుగా ప్రసిద్ధి చెందిన కంచెర్ల గోపన్న నామధేయం కల గొప్ప రామభక్తుడు వ్రాసిన, దాశరథీ శతకం లోని కొన్ని పద్యాలు సమకూర్చుటమయినది. మిగిలిన పద్యాలు కూడా త్వరలో మీ ముందుకు తీసుకుని రావటానికి ప్రయత్నం చేస్తాను.తప్పులు ఎక్కడయినా కనపడితే దయతో తెలియజెయ్యమని విన్నపము.

శ్రీ రఘురామ! చారు తులసీదళ దామ! శమ క్షమాది శృం
గార గుణాభిరామ! త్రిజగన్నుత శౌర్యరమాలలామ! దు
ర్వార కబంధ రాక్షస విరామ! జగజ్జన కల్మషార్ణవో
త్తరతనామ! భద్రగిరి దాశరథీ! కరుణపయోనిధి

రామ! విశాల విక్రమ పరాజిత భార్గవరామ! సద్గుణ
స్తోమ! పరాంగనావిముఖ సువ్రతకామ! వినీలనీరద
శ్యామ! కకుత్థ్సవంశకలశాంబుధిసోమ! సురారిదోర్బలో
ద్ధామ విరామ! భద్రగిరి దాశరథీ! కరుణపయోనిధి!

అగణిత సత్యభాష! శరణాగత పోష! దయాలసజ్ఝరీ
విగత సమస్తదోష! పృథివీసురతోష! త్రిలోకపూతకృ
ద్గగనధునీ మరంద పదకంజ విశేష! మణిప్రభాధగ
ద్ధగితవిభూష! భద్రగిర్ దాశరథీ! కరుణపయోనిధి!

JOIN SCHOOLS5 to 9219592195 & 9223492234 www.schools5.tk

Schools

రంగదరాతి భంగ! ఖగరాజతురంగ! విపత్ప్రమపరో
త్తుంగ తమఃపతంగ! పరితోషితరంగ! దయాంతరంగ! స
త్సంగ! ధరాత్మజాహృదయ సారసభృంగ! నిశాచరాబ్జ మా
తంగ! శుభాంగ! భద్రగిరి దాశరథీ! కరుణపయోనిధి!

శ్రీద! సనందనాది మునిసేవిత పాద! దిగంతకీర్తి సం
పాద! సమస్తభూత పరిపాలవినోద! విషాదవల్లి కా
చ్ఛేద! ధరాధినాథకుల సింధుసుధామయపాద! నృత్తగీ
తాది వినోద! భద్రగిరి దాశరథీ! కరుణపయోనిధి!

ఆర్యులకెల్ల మ్రొక్కి వినతాంగుడనై రఘునాథభట్టరా
చార్యులకంజలెత్తి కవి సత్తములన్ వీనుతించి కార్యనా
కర్యమెలర్పనొక్క శతకం బొనగూర్చి రచింతునేడుతా
త్పర్యమునన్ గ్రహింపుమిది దాశరథీ! కరుణపయోనిధి!

మసగొనిరేగుబండ్లకును మౌక్తికముల్ వెలవోసినట్లు దు
ర్వ్యసనముజెంది కావ్యము దురాత్ములకిచ్చితి మొశమయ్యెనా
రసనకుబూతవృత్తి సుకరంబుగజేకురునట్లు వాక్సుధా
రసములు చిల్కబద్యముఖ రంగమునందు నటింపవయ్య! సం
తసమునుజెంది భద్రగిరి దాశరథీ! కరుణపయోనిధి!

శ్రీ రమ్ణీయహార! యతసికుసుమాభ శరీర! భక్త మన్
దార! వికారదూర! పరతత్త్వవిహార! త్రిలోకచేతనో
ద్ధార! దురంత పాతక వితాన విదూర! ఖరాదిదైత్యకాం
తారకుఠార! భద్రగిరి దాశరథీ! కరుణపయోనిధి!

JOIN SCHOOLS5 to 9219592195 & 9223492234 www.schools5.tk

దురితలతలవిత్ర! ఖరదూషణ కాననవీతిహోత్ర! భూ
భరణ కలావిచిత్ర! భవ బంధవిమోచనసూత్ర! చారువి
స్ఫురదరవిందనేత్ర! ఘన పుణ్యచరిత్ర! వినీలభూరి కన్
ధరసమగాత్ర! భద్రగిరి దాశరథీ! కరుణపయోనిధీ!

కనకవిశాలచేల! భవకానన శాతకుఠారధార! స
జ్జన పరిపాలశీల! దివిజస్తుత సద్గుణకాండ! కాండ సన్
జనిత పరాక్రమక్రమ విశారద! శారదకందకుంద చన్
దన ఘనసారయశ! దాశరథీ! కరుణపయోనిధీ!

శ్రీ రఘువంశ తోయధికి శీతమయూఖుడవయిన నీ పవి
త్రోరు పదాబ్జముల్ వికసితోత్పల చంపకవృత్త మాధురీ
పూరిత వాక్ప్రసూనములబూజలొనర్చెదజిత్తగింపు మా
తారకనామ! భద్రగిరి దాశరథీ! కరుణపయోనిధీ!

గురుతరమయిన కావ్యరస గుంభన కబ్బురమంది ముష్కరుల్
సరసుల మాడ్కి సంతసిలజాలుదురోటు! శశాంకచంద్రికాం
కురములకిందు కాంత మణికోటి స్రవించిన భంగి వింధ్య భూ
ధరమున జారునే శిలలు దాశరథీ! కరుణపయోనిధీ!

తరణికులేశ! నానుడులదప్పులు గల్గిన నీదునామన
ద్విరచితమయిన కావ్యము పవిత్రముగాదె? వియన్నదీ జలం
బరుగుచు వంకయైన మలినాకృతిబారినదన్మహత్త్వమున్
దరమె గణింపనెవ్వరికి దాశరథీ! కరుణపయోనిధీ!

దారుణ పాతకాబ్ధికి సదా బడబాగ్ని, భవాకులార్తి వి
స్తార దవానలార్చికి సుధారసవృష్టి, దురంత దుర్మతా
చారభయంకరాటవికి జండ కఠోరకుఠారధార నీ
తారకనామ మెన్నుకొన దాశరథీ! కరుణాపయోనిధీ!

హరునకు నవ్విభీషణున కద్రిజకుందిరు మంత్రరాజమై
కరికి నహల్యకున్ ద్రుపదకన్యకునార్తిహరించిచుట్టమై
పరగినయట్టి నీపతితపావననామము జిహ్వాపై నిరం
తరము నటింపజేయుమిక దాశరథీ! కరుణాపయోనిధీ!

ముప్పునగాలకింకరులు ముంగిట వచ్చినవేళ రోగముల్
గొప్పరమైనచో గఫము కుత్తుక నిండినవేళ బాంధవుల్
గప్పినవేళ మీ స్మరణ గల్గునొ కల్గదొ నాటికిప్పుడే
తప్పకచేతు మీ భజన దాశరథీ! కరుణాపయోనిధీ!

పరమదయానిధే! పతితపావననామ! హరే యటంచు సు
స్థిరమతులై సదా భజనసేయు మహాత్ముల పాదధూళి నా
శిరమునదాల్తు మీరటకు జేరకుడంచు యముండు కింకరో
త్కరమున కానపెట్టెనట దాశరథీ! కరుణాపయోనిధీ!

అజునకు తండ్రివయ్యు సనకాదులకుంబర తత్త్వమయ్యు స
ద్ద్విజమునికోటికెల్ల గులదేవతవయ్యు దినేశ వంశ భూ
భుజులకు మేటివయ్యు బరిపూర్ణుండవై వెలుగొందు పక్షి రా
డ్ధ్వజ! మిముబ్రస్తుతించెదను దాశరథీ! కరుణాపయోనిధీ!

JOIN SCHOOLS5 to 9219592195 & 9223492234 www.schools5.tk

Schools

పండిత రక్షకుండఖిల పాపవిమోచనుడబ్జ సంభవా
ఖండల పూజితుండు దశకంఠ విలుంఠన చండ కాండ కో
దండ కళప్రవీణుడను తావక కీర్తి వధుటికిత్తు బూ
దండలుగాగ నా కవిత దాశరథీ! కరుణపయోనిధి!

శ్రీరమ సీతఫాఫ నిజసేవల బృందము వైష్ణవా
చార జనంబుగాగ విరజానది గౌతమిగా, వికుంఠము
న్నారయ భద్రశైల శిఖరాగ్రముగాగ వసించుచేతనో
ద్ధారకుడయిన విష్ణుడవు దాశరథీ! కరుణపయోనిధి!

కంటి నదీతటంబు బొడగంటిని భద్రనగాధి వాసమున్
గంటు నిలాతనూజ, సురుకార్ముక మార్గణ శంఖ్స చక్రము;
గంటిని, మిమ్ము లక్ష్మణుని గంటిగృతార్ధుడనైతి నో జగ
త్కంటక దైత్య నిర్ధళన! దాశరథీ! కరుణపయోనిధి!

వాలికులకున్ వాలాగ్రమున నర్ధము సేకురుభంగి దప్పిచే
నలమట జెందువానికి సురాపగలో జలమబ్బినట్లు, దు
ర్మలిన మనోవికారినగు మర్త్యుని నన్నొడగూర్చి నీ పయిం
దలపుఘటింప జేసితివి,దాశరథీ! కరుణపయోనిధి!

రాముడు, ఘోరపాతక విరాముడు, సద్గుణ కల్పవల్లికా
రాముడు, షడ్వికారజయరాముడు, సాధుజనావన వ్రతో
ద్ధాముడు, రాముడే పరమదైవము మాకని మీయడుంగు కెం
దామరలే భజించెదను, దాశరథీ! కరుణపయోనిధి!

JOIN SCHOOLS5 to 9219592195 & 9223492234 www.schools5.tk

Schools

చక్కెర మాని వేము దినజాలిన కైవడి మానవాధముల్
పెక్కురు బక్కదైవముల వేమరుఁ గొల్చెదరట్ల కాదయా!
మ్రొక్కిన నీకు మ్రొక్కవలె, మోక్షమొసంగిన నీవ ఈవలెన్,
దక్కిన మాట లేమిటికి? దాశరథీ కరుణా పయోనిధీ!

చరణము సోకినట్టి శిల జవ్వని రూపగుటొక్క వింత, సు
స్థిరముగ నీటిపై గిరులు దేలిన దొక్కటి వింత, గాని, మీ
స్మరణ దనర్చు మానవులు సద్గతిఁ జెందిన దెంత వింత యీ
ధరను? ధరాత్మజా రమణ, దాశరథీ కరుణా పయోనిధీ!

చిక్కని పాలపై మిసిమిఁ జెందిన మీగడ పంచదారతో
మెక్కిన భంగి మీ విమల మేచక రూప సుధారసంబు నా
మక్కువ పళ్ళెరంబున సమాహిత దాస్యమనేటదో యిటున్
దక్కెనటంచు జుర్రెదను దాశరథీ కరుణా పయోనిధీ!

"పరమ దయానిధే! పతిత పావన నామ హరే!" యటంచును
స్థిరమతులై సదా భజన సేయు మాహాత్ముల పాద ధూళి నా
శిరమునఁ దాల్తు మీరటకుఁ జేరకుడనుచు యముండు కింకరో
త్కరముల కాన బెట్టునట దాశరథీ కరుణాపయోనిధీ!

భండన భీము డార్తజన బాంధవు డుజ్జ్వల బాణ తూణ కో
దండ కళా ప్రచండ భుజ తాండవ కీర్తికి, రామ మూర్తికిన్,
రెండవ సాటి దైవ మిక లేడనుచున్, గడగట్టి, భేరికా
దాండ డడాండ డాండ నినాదంబు లజాండము నిండ, మత్తవే
దండము నెక్కి చాటెదను! దాశరథీ కరుణా పయోనిధీ!

JOIN SCHOOLS5 to 9219592195 & 9223492234 www.schools5.tk

ముప్పునఁ గాలకింకరులు ముంగిట వచ్చిన వేళ, రోగముల్
గొప్పరమైనచోఁ గఫము కుత్తుక నిండిన వేళ, బాంధవుల్
గప్పిన వేళ, మీ స్మరణ గల్గునొ గల్గదొ, నాటికిప్పుడే
తప్పక చేతు మీ భజన దాశరథీ కరుణాపయోనిధీ!

శ్రీరమ సీత గాగ, నిజసేవక బృందము వీర వైష్ణవా
చార జనంబుగాగ, విరజానది గౌతమిగా వికుంఠము
న్నారయ భద్రశైల శిఖరాగ్రముగాగ వసించు చేతనో
ద్ధారకుడైన విష్ణుడవు దాశరథీ కరుణాపయోనిధీ!

సిరి గల నాడు, మైమరచి చిక్కిన నాడు, తలంచి పుణ్యముల్
పొరి పొరి చేయనైతి నని పొక్కినఁ గల్గునె? గాలి చిచ్చుపై
కెరలిన వేళ, డప్పి గొని కీడ్పడు వేళ, జలంబుఁ గోరి త
త్తరమునఁ ద్రవ్వినం గలదె? దాశరథీ కరుణాపయోనిధీ!

హాలికునకున్ హాలాగ్రమున నర్థము సేకురు భంగి, దప్పిచే
నలమటఁజెందు వానికి సురాపగలో జలమబ్బినట్లు, దు
ర్మలిన మనోవికారినగు మర్త్యుని నన్నొడఁగూర్చి నీ పయిం
దలపు ఘటింపఁజేసితివి దాశరథీ కరుణాపయోనిధీ!